మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం
23 నవంబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

సీతారామ కాలువ పనులను అడ్డుకున్న రైతులు నేటి మార్కెట్ ప్రకారం పరిహారం ఇవ్వాలి బాధిత రైతులు డిమాండ్

కారేపల్లి నవంబర్ 22 మీ వార్త ప్రతినిధి:

సీతారామ ప్రాజెక్టు కాలువ పనులకు భూసేకరణకు సంబంధించి 2021లో నిర్ణయించిన పరిహారం కాకుండా, ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులు సీతారామ కాలువ నిర్మాణపు పనులను ఆదివారం అడ్డుకున్నారు.సింగరేణి మండలం కమలాపురం రైతులుసుమారు 45 మంది రైతుల 54 ఎకరాల భూమిని 2021లో అధికారులు సేకరించి నష్ట పరిహారం ప్రకటించారు. ఎకరానికి రూ.10.50 లక్షల చొప్పున పరిహారం నిర్ణయించినప్పటికీ, చాలాకాలం డబ్బులు అందకపోవడంతో రైతులు ఆ భూముల్లో సాగు కొనసాగించారు. ఈ ఏడాది ఆగస్టు 25న పరిహారం మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వారు తెలిపారు. అయితే, అప్పటికే భూముల్లో వరి, పత్తి పంటలు సాగు చేయగా ప్రస్తుతం అవి దిగుబడికి వచ్చాయి. ఈ సమయంలో కాలువ నిర్మాణానికి కాంట్రాక్టర్ జేసీబీ యంత్రాలను తీసుకురావడంతో



రైతులు అడ్డుకున్నారు. 2021లో నిర్ణయించిన పరిహారం కాకుండా 2026 మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.. ఇదే ప్రాజెక్టు పరిధిలోని మరో మండల రైతులకు ఎకరానికి రూ.19.25 లక్షల పరిహారం ప్రకటించారని, తమకు మాత్రం తక్కువ మొత్తం చెల్లించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కూడా సమాన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు పూర్తిగా కోసుకునే వరకు కాలువ నిర్మాణ పనులు నిలిపివేయాలని రైతులు స్పష్టం చేశారు. పంట చేతికొచ్చే దశలో పనులు చేపడితే తీవ్రంగా నష్టపోతామని పేర్కొన్నారు.

కోర్టు ఆదేశాలు రాలేదు.. పనులు చేపడతభూముల పరిహారం విషయంలో రైతులు కోర్టును ఆశ్రయించారని నీటిపారుదల శాఖ ఏఈ సందీప్ తెలిపారు. 54 ఎకరాల భూమిని రెవెన్యూ శాఖ తమ శాఖకు అప్పగించిందని, ఈ ఏడాది ఆగస్టులో ప్రభుత్వం పరిహారం రైతుల ఖాతాల్లో జమ చేసిందని వివరించారు. పరిహారం సరిపోలేదని రైతులు కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమకు ఎలాంటి ఆదేశాలు అందలేదన్నారు. అందుకే కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా చేతికొచ్చే వరకు ఖాళీగా ఉన్న భూముల్లో పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. పనులను అడ్డుకునే అధికారం రైతులకు లేదని, యంత్రాలను నిలిపివేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని అన్నారు. పరిహారం విషయంలో తమకు అన్యాయం జరిగిందని రైతులు ఆందోళన చేస్తుండగా, పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీంతో కమలాపురం సీతారామ కాలువ భూసేకరణ వ్యవహారం ఉద్రిక్తంగా మారింది.

ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేరడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

- సంత మాజీ చైర్మన్ ఐలయ్య

కారేపల్లి నవంబర్ 22 మీ వార్త ప్రతినిధి:

ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేరడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యంగా ప్రభుత్వం భావిస్తుందని దానికి అనుగుణంగానే ఇందిరమ్మ ఇల్లు వేగంగా పూర్తవుతున్నాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు సంత దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి లు అన్నారు. మండల పరిధిలోని రేగుల గూడెం పంచాయతీ పరిధిలోని రొట్ట మాకు రేవు గ్రామంలో ఆదివారం లబ్ధిదారులు చీమల శిరీష రవి దంపతుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం లో పాల్గొన్నారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయకత్వంలో ఇండ్ల నిర్మాణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పరంపరగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు ఇందిరా గాంధీ పేరుతో అనేక సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో రేగుల గూడెం పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ బీమా పథకం ప్రతి కుటుంబంలో పెద్దవారికి వర్తించే విధంగా అందరూ జాగ్రత్తగా పేర్లు నమోదు చేసుకోవాలని ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు గ్రామంలో



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఇరప నరసింహారావు చీమల సర్వే అయ్యా గ్రామ పెద్దలు బుర్ర స్వామి రాములు బక్కయ్య పాపారావు శంకర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 29న హైదరాబాద్‌లో భారీ ప్రజా ప్రదర్శన -- బహిరంగ సభ

- మోడీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై

- ప్రజాగర్జనను జయప్రదం చేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై.పుల్లయ్య

కామేపల్లి, నవంబర్ 22 మీ వార్త ప్రతినిధి :

కేంద్రం లోని బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 29న హైదరాబాద్‌లో భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య తెలిపారు. కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ





చేస్తూ, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతోందని, ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తోందని విమర్శించారు.రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాల ని, పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూములు పంపిణీ చేయాలని కోరారు.విద్య, వైద్యం, ఉపాధి రంగాలను బలోపేతం చేయాలని, ప్రజా హక్కులు, రాజ్యాంగ విలువలను కాపాడాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని, డిసెంబర్ 29న హైదరాబాద్‌లో జరిగే ప్రజాగర్జనకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, జిల్లా నాయకులు ఎస్.కే.లాల్ మియా, ఎడ్లపల్లి ఉపేందర్, కేలోతు లక్ష్మణ్, వడ్డే వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు, జరపల రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో అర్హులైన ప్రతి పేదవాడికి వర్తించాలి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి

- నమోదు గడువును పొడిగించాలి:

- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

నేలకొండపల్లి నవంబర్:22 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి: ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ వర్తింపజేయాలని బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హతల పేరుతో పరిమితులు విధించకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

నేలకొండపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో వయస్సు పరిమితి, బ్యాంకు ఖాతాల నిబంధనలు లేకుండా ప్రతి ఒక్కరికీ బీమా



వర్తింపజేయాలని అన్నారు. కుటుంబంలో కేవలం ఒక్కరికే బీమా అవకాశం కల్పించడం వల్ల మిగిలిన కుటుంబ సభ్యులకు భద్రత లేకుండా పోతుందని పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించినప్పుడే ఈ పథకం ద్వారా అన్ని కుటుంబాలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా బీమా పథకంలో పేర్ల నమోదు కోసం ప్రభుత్వం కేటాయించిన సమయం తక్కువగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ సమాచారం చేరి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించేందుకు నమోదు గడువును మరింత పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలను సడలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, దారావత్ వీరు నాయక్, తేజావత్ మల్లికార్జున, బానోతు శ్రీనివాసరావు, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులే హాజరు కావాలి

- క్రింది స్థాయి సిబ్బందిని పంపించవద్దు

- సమయపాలన కచ్చితంగా పాటించాలి

- ఆలస్యంగా హాజరై ముందుగానే వెళ్తే సహించేది లేదు

- కామేపల్లి ఎంపీడీవో సోంలాల్

కామేపల్లి, నవంబర్ 22 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులే విధిగా హాజరు కావాలని,క్రింది స్థాయి సిబ్బందిని ఎంత మాత్రం పంపించవ ద్దు అని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ ఆదివారం కోరారు.సకాలంలో హాజరుకావాలని, ఆలస్యంగా హాజరైతే ఉపేక్షించేది లేదన్నారు.
ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరమే అధికారులు వెళ్లాలని పూర్తి కాకముందు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్ళవద్దన్నారు.హాజరు కాని వారిపై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుం దన్నారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్న ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రజావాణి మండల స్థాయిలో వేదిక అని ఎంపీడీవో సోంలాల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

గాంధీభవన్‌లో టీపీసీసీ స్టాండింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం.



ఖమ్మం, నవంబర్ 22, మీ వార్త ప్రతినిధి.

ఏ ఐ సి సి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి గా ఎంపికైన బి యం సందీప్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయనకు స్వాగతంపలికి ,హైదరాబాద్ గాంధీభవన్‌లో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ స్టాండింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టాండింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్ , టీపీసీసీ అధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పీసీసీ కార్యవర్గ సభ్యులు పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని మంత్రి వర్యులు,శాసనసభ సభ్యులు మరియు శ్రేణులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుదాం అని అన్నారు.

రాజీవ్ నగర్ తండా గుడిసేవాసులకు ఇళ్ల పట్టాలు మంచినీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలి.....

- ఎస్కే సాబీర్ పాషా సిపిఐ జిల్లా కార్యదర్శి



ఇల్లందు, నవంబర్ 22. మీ వార్త ప్రతినిధి

సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధి లో గల రాజీవ్ నగర్ తండాలో మంచినీటి సౌకర్యం కరెంట్ మీటర్లు ఇంటి నెంబర్లు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డిమాండ్ చేసినారు రాజీవ్ నగర్ తండాలో పర్యటించి ఆ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తక్షణమే వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని సాబీర్ పాషా డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్ మండల కార్యదర్శి బొప్పి శెట్టి సత్యనారాయణ గిరిజన సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోత్ కృష్ణ రాజీవ్ తండా నివాసి రామ్ దాస్ తిలక్ నగర్ ఉపసర్పంచ్ ఖాసిం మంచాల వెంకటేశ్వర్లు దాసు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్యనియామకాలను కంపెనీ సర్కులర్ ప్రకారం అమలు చేయాలి

- మంద నరసింహారావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

కొత్తగూడెం నవంబర్ 22 మీ వార్త ఆర్ సి

కారుణ్య నియామకాలు గతంలో కంపెనీ సర్కులర్ ప్రకారం అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. దాదాపు 70 నుంచి 90% దాకా కార్మికులు మెడికల్ ఇన్వాల్వేషన్ అయి వారి వారసులకు ఉద్యోగాలు వచ్చేవి. కానీ గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు సక్రమంగా కారుణ్య నియామకాల క్రింద మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వారి వారసులకు ఉద్యోగాలు రాకపోవడం వల్ల కార్మికులు మనోవేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ ఉద్యోగాలు రాకపోవటం వల్ల వారి కుటుంబాలలో అనేక కలహాలకు కారణం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా కారుణ్య నియామకాలలో అవినీతి జరుగుతుందని కారణంతో కొంతకాలంగా మెడికల్ బోర్డు నిర్వహించ లేదు. అవినీతి అనేది ఒకసారి మరో ప్రక్క కంపెనీ సర్కులర్ ప్రకారం ఈ కింద తెలియజేసిన 16 జబ్బులకు మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేసి కార్మికులకు న్యాయం చేయాలని , 16 జబ్బులు పరిగణనలోకి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తోంది.



1)పక్షవాతం
2) కిడ్నీ సమస్యలు
3) లివర్ సంబంధించి
4)క్యాన్సర్
5)మూర్ఛ రోగం
6)మానసిక రోగం మెదడు నాడి కణాలు పనిచేయకపోవడం
7) అవయవాలు కోల్పోవడం
8) గుండె జబ్బు గుండెకు సంబంధించిన ఏడు రోగాలు
9) టీబి.క్షయ
10) హెచ్ఐవి
11)లెప్రసీ (కుష్ట వ్యాధి)
12) కీళ్లవాతం నాలుగో గ్రేడు
13) కంటి చూపు, వినికిడి కోల్పోవడం
14)మానసిక సంబంధమైన రోగాలు
15) ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులు
16) ప్రమాదం వల్ల సంభవించిన పూర్తి అంగవైకల్యం.

సింగరేణిలో 35 సంవత్సరాల కు పైగా తమ రక్తాన్ని ధారపోసి ప్రకృతికి విరుద్ధంగా అండర్ గ్రౌండ్ లో దుమ్ము దూళి బుక్కుతూ అనేక రోగాలకు లోన్ అవుతూ రాష్ట్రానికే వెలుగునిచ్చిన బొగ్గుగని కార్మికుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం కారుణ్య నియామకాల పేరుతో తెలిపిన 16 జబ్బుల క్రింద మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేసి తమ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఉద్దేశంతో సర్కులర్ జారీ చేసి అమలు చేసిన ఫలితంగా కార్మికులు ఈ స్కీము ద్వారా ఫలితాన్ని పొందారు. దీనిని కొంతమంది స్వార్థపరులు మొదటి నుండి అక్రమ మార్గాల ద్వారా ఉపయోగించుకొని లబ్ధి పొందారు. ఈ స్కీం ద్వారా గతంలో 70 నుంచి 90% దాకా లబ్ధి పొందిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం ఇస్తున్న పది , 12 శాతం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాంటి సందర్భంలో మధ్య దళారుల ప్రమేయం లేకుండా ఇప్పటికైనా పై జబ్బులను దృష్టిలో పెట్టుకొని బొగ్గుగని కార్మికులకు ఈ స్కీమును అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానికి మరియు సింగరేణి యాజమాన్యానికి ఎంతైనా ఉన్నదని సిఐటియు పేర్కొంటుంది.

సింగరేణి ది లారీ అసోసియేషన్ ఎన్నికల్లో కొండపల్లి రమేష్ రెడ్డి ప్యానెల్ ఘనవిజయం

- ప్రెసిడెంట్‌గా 150 ఓట్ల భారీ మెజార్టీతో రమేష్ రెడ్డి విజయం



సత్తుపల్లి నవంబర్ 22 మీ వార్త అర్ సి

సింగరేణి ది లారీ అసోసియేషన్ ఎన్నికల్లో కొండపల్లి రమేష్ రెడ్డి ప్యానెల్ ఘనవిజయం సాధించింది. అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలలో వివిధ పదవులకు పోటీ చేసిన అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనగా, కొండపల్లి రమేష్ రెడ్డి ప్యానెల్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్నారు.

ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి

ప్రెసిడెంట్
- పాలకుర్తి దాసు -- 61 ఓట్లు
- ముఖరం హుస్సేన్ మహ్మద్ -- 62 ఓట్లు
- రమేష్ రెడ్డి కె. -- 212 ఓట్లు

రమేష్ రెడ్డి కె. 150 ఓట్ల భారీ మెజార్టీతో ప్రెసిడెంట్‌గా విజయం సాధించారు.

వైస్ ప్రెసిడెంట్
- అచ్చిరెడ్డి వి. -- 114 ఓట్లు
- కమిల్ షేక్ (ఖలీల్) -- 182 ఓట్లు
- శేషగిరిరావు ఎం. -- 37 ఓట్లు

కమిల్ షేక్ (ఖలీల్) 68 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

సెక్రటరీ
- కోటేశ్వరరెడ్డి వి. -- 121 ఓట్లు
- మురళి ఎం. -- 216 ఓట్లు

ఎం . మురళి 95 ఓట్ల మెజార్టీతో సెక్రటరీగా విజయం సాధించారులి .

జాయింట్ సెక్రటరీ
- గౌస్ షేక్ -- 84 ఓట్లు
- సురేష్ వి. (యేసు) -- 164 ఓట్లు
- వేణు బి. -- 86 ఓట్లు

సురేష్ వి. (యేసు) 78 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ట్రెజరర్
- మదార్ షేక్ -- 49 ఓట్లు
- మౌలాలి షేక్ -- 124 ఓట్లు
- విజయ్ కుమార్ ఎన్. -- 163 ఓట్లు

విజయ్ కుమార్ ఎన్. 39 ఓట్ల మెజార్టీతో ట్రెజరర్‌గా విజయం సాధించారు.

ఎన్నికల్లో విజయం సాధించిన కొండపల్లి రమేష్ రెడ్డి ప్యానెల్ అభ్యర్థులకు అభిమానులు , మద్దతుదారులు అభినందనలు తెలిపారు. ఈ విజయంతో అసోసియేషన్‌లో నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టి లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు.

ఖమ్మంలో ఘనంగా బంజారాల కార్తీక మాస వన సమారాధన.





- ముఖ్యఅతిథి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

ఖమ్మం,నవంబర్ 22,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం జిల్లా కేంద్రంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లావ్యాప్తంగా వేలాది మంది బంజారా కుటుంబాలు పాల్గొని సందడి చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ఐక్యత కోసం ఉద్యోగులు , ఉపాధ్యాయులు , కార్మికులు , కర్షకులు , డాక్టర్లు , న్యాయవాదులు సమిష్టిగా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జాతి ఐక్యతకు మరింత దోహదపడాలని పిలుపునిచ్చారు.వన సమారాధనను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చంద్రావతి , బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ సుందర్ లాల్ , అజ్మీర వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వనభోజన నిర్వహణ కమిటీ కన్వీనర్ పోరిక లచ్చిరాం , కో-కన్వీనర్లు భూక్య మంగ్యా నాయక్ , మాలోత్ రామారావు , కోశాధికారి మంగీలాల్ జాదవ్ , ముఖ్య సలహాదారులు భూక్య చంద్రు నాయక్ , తిరుపతి , గంగావత్ రమేష్ , శోభన్ నాయక్‌లను ఎమ్మెల్యే అభినందించారు . అలాగే గిరిజన నాయకులు బానోత్ వీరు నాయక్ , బానోత్ కిషన్ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , మాలోత్ రాజా నాయక్ , బాల్ సింగ్ నాయక్ , చక్రవర్తి నాయక్ , భాగ్యరావు , పాపాలాల్ , బన్సీలాల్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

జన చైతన్య దీపాలు అరసంకవి, గాయకులు కేంద్ర రాష్ట్ర పాలన విధానాన్నిఎండగట్టాలి

- చైతన్యం దిశగా తీసుకోవాల్సిన బాధ్యత అరసం కవులపై ఉన్నది

- పల్లేరు వీరస్వామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

కొత్తగూడెం నవంబర్ 22 మీ వార్త ఆర్ సి

ఖమ్మం జిల్లా కేంద్రం లోని గిరి ప్రసాద్ భవన్ లో ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభ్యుదయ రచయితల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది, ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి రానున్న 2027 ఫిబ్రవరి 13,14, తేదీలలో ఖమ్మం గిరిప్రసాద్ భవనం నందు జరుగనున్న తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) నాలుగవ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కమిటీని ఏర్పాటులో భాగంగా అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సభను ఉద్దేశించి పల్లేరు వీరస్వామి మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక అంశాలపై



ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండి సామాజిక స్పృహతో సామాజిక రుగ్మతలపై పోరాటం చేయాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన ప్రజా వ్యతిరేక విధానాన్ని, ఎన్నికల ముందు వారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరిస్తూ ప్రైవేటీకరణలను ప్రోత్సహిస్తూ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నా పాలకుల తమను నీతిని ఎండ కట్టాల్సిన అవసరం కవులపై ఉన్నదని వారన్నారు, సమాజాన్ని మేల్కొల్పాల్సిన కవితలు పాటలు అందించాల్సిన బాధ్యత కవులపై ఉన్నదని దాన్ని ప్రతి కవి గుర్తించుకోవాలని తొలి తెలంగాణ మలి తెలంగాణ పోరాటంలో కవి గాయకుల పాత్ర అజరామ రమణి పల్లేరు వీరస్వామి ఉద్బోధించారు

పోరాటాల పురిటి గడ్డ మన ఖమ్మం జిల్లాలో 2027 ఫిబ్రవరి 13 14 తేదీలలో ఖమ్మం గిరిప్రసాద్ భవనంలో జరిగే రసం రాష్ట్ర మహాసభలను దిగ్విజయం చేయాలని, అందుకు ఉమ్మడి జిల్లాలో ఉన్న కవి మిత్రులందరికీ సమాచారాన్ని అందించి మహాసభలను విజయవంతం చేసే దిశగా సిపిఐ కమ్యూనిస్టు పార్టీ పూర్తి సహాయ సహకారాలతో ఈ మహాసభలను నాయకత్వం తో మాట్లాడి రసం నాయకత్వం బాధ్యతగా పనిచేయాలని వారన్నారు.అనంతరం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్, ఉపాధ్యక్షులు నిధి,జమ్ముల జితేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కొంపెల్లి రామయ్య, ప్రధాన కార్యదర్శి అంగోతు జయవాసు ,తోటపల్లి సృజన్ కుమార్, సి హెచ్ ఆంజనేయులు, వై లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో అఖిల భారత కరాటే ఛాంపియన్‌షిప్ -- 2026.

- మహమ్మద్ తాజుద్దీన్ బాబా స్మారకార్థం జాతీయ స్థాయి కరాటే పోటీలు.

- ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.

ఖమ్మం,నవంబర్ 22.మీ వార్త ప్రతినిధి.

ఈ ఛాంపియన్‌షిప్‌కు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధికి, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి ఇటువంటి జాతీయ స్థాయి పోటీలు ఎంతో దోహదపడతాయి. కరాటే అనేది కేవలం ఒక యుద్ధకళ మాత్రమే కాకుండా, ఆత్మనిగ్రహం, పట్టుదల, సమయపాలన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమని నిర్వాహకులు పేర్కొన్నారు.స్టార్ డ్రాగన్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు, బ్లాక్ బెల్ట్ 8వ డాన్, వరల్డ్ ఫునకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ ఎం.డి. గఫూర్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. చీఫ్ రిఫరీ అండ్ జడ్జిగా చంద్రశేఖర్, వరల్డ్ ఫునకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షుడిగా వ్యవహరించారు.హసన్ ఇస్మాయిల్, మహమ్మద్ యాకూబ్ లు తో పాటు వివిధ ప్రాంతాల నుంచి కరాటే క్రీడాకారులు పాల్గొని పోటీలు యువ ప్రతిభను వెలికితీయడంతో పాటు జాతీయ స్థాయిలో తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు మంచి వేదిక దొరికింది. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగుతూ దేశానికి మంచి క్రీడాకారులుగా ఎదగాలని నిర్వాహకులు ఆకాంక్ష అని తెలిపారు.





అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన కరాటే క్రీడాకారులకు ముఖ్య అతిథులు, నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని ఖమ్మం జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బచ్చు విజయ్ కుమార్,ఆర్జేసీ కృష్ణ,ఎస్.కే మక్బుల్, బత్తుల మురళి, కర్ణాటి కృష్ణ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కుటుంబ జీవిత బీమా పథకం అమలు తీరును పరిశీలించిన బచ్చలకూరి నాగరాజు

నేలకొండపల్లి నవంబర్:22 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు అన్నారు.

ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ఆయన సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి,కార్యక్రమ నిర్వహణ తీరును సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో జీవిత బీమా ఎంతో కీలకమని,ఇలాంటి





పథకాల ద్వారా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా లభిస్తుందని తెలిపారు.

కోరట్లగూడెం గ్రామంలోని అర్హులైన ప్రజలందరూ ఈ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని,ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా సంబంధిత కేంద్రానికి చేరుకొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అలాగే గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల సమాచారం చేరేలా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరినప్పుడే వాటి అసలైన లక్ష్యం నెరవేరుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

కమ్మ వారి కార్తీక మాసంలో వైభవంగా నాచేపల్లిలో కార్తీక వనభోజన మహోత్సవం

- ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు.. ఆటపాటలు, నృత్యాలతో సందడి.. 75 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఘన సన్మానం

నేలకొండపల్లి నవంబర్:22 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో కమ్మవారి కార్తీక వనభోజన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన పచ్చ వెంకటేష్ రావు మామిడి తోటలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు నాచేపల్లి గ్రామానికి చెందిన కమ్మవారు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.

కార్తీక మాసం ఆధ్యాత్మిక విశిష్టతను చాటుతూ ముందుగా మహిళలు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన అనంతరం సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు ఒకచోట చేరడంతో మామిడి తోటలో పండుగ వాతావరణం నెలకొంది.

అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు, యువతీ





యువకులు ఉత్సాహంగా ఆటపాటలు, నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు. పలువురు తమ ఉపన్యాసాల ద్వారా కార్తీక మాసం ప్రాముఖ్యతను, సంప్రదాయాలను, సామాజిక ఐక్యత ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా 75 సంవత్సరాలు పైబడిన వృద్ధులను ఘనంగా సన్మానించారు. పెద్దలను గౌరవించడం, వారి అనుభవాలను గౌరవప్రదంగా గుర్తించడం వంటి మంచి సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వృద్ధులను సత్కరించడం ద్వారా యువతకు పెద్దల పట్ల గౌరవభావం, కుటుంబ విలువల ప్రాధాన్యతను తెలియజేశారు.

అనంతరం అందరూ కలిసి సామూహికంగా వనభోజనాలు చేశారు. చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఆనందంగా గడిపారు. రోజువారీ పనులు, బిజీ జీవితాలకు కొంత విరామం ఇచ్చి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఒకచోట చేరి ఆత్మీయతను పంచుకున్నారు.

కార్తీక మాస ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణ, పెద్దల గౌరవం వంటి విలువలను ప్రతిబింబించేలా ఈ వనభోజన మహోత్సవం సాగింది. నాచేపల్లి గ్రామ కమ్మవారు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా, విజయవంతంగా ముగిసింది.

మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే రాగమయి భేటీ

- కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ, సీతారామ జలాలపై కీలక చర్చ

దమ్మపేట నవంబర్ 22 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తుమ్మల నాగేశ్వరరావు, నివాసంలో జరిగిన ఈ భేటీలో సత్తుపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, పెండింగ్ సమస్యలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.సాగునీరు, ప్రధానంగా వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని మంత్రి, ఎమ్మెల్యే సమీక్షించారు. దీంతోపాటు సీతారామ ప్రాజెక్టు జలాల ద్వారా సత్తుపల్లి డివిజన్‌లో సాగైన పంటల వివరాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను వివరించగా, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టమైన హామీ



ఇచ్చారు.పథకాల అమలుపై సమీక్ష సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల స్థితిగతులు, వాటి పురోగతిపై ఇరువురు నేతలు ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, పలు శాఖల అధికారులు,మంత్రి తుమ్మల అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ పల్లి OC, కోయగుడెం OC-3 గనులు రావడం పట్ల AITUC హర్షం

ఇల్లందు, నవంబర్ 22. మీ వార్త ప్రతినిధి

శ్రావణ పల్లి ఓపెన్ కాస్ట్ గని మందమర్రిలో మరియు కోయగుడెం రాజ-3 గని ఇల్లందు ఏరియాలో ప్రారంభం కావడం పట్ల ఎఐటియుసి- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ హర్షం వ్యక్తం చేస్తుందని బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు అన్నారు ఈసందర్భంగా కోయగుడెం ఓసిపిలో ఆదివారం ఉదయం షిప్టులో ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు గనుల కోసం ఎఐటియుసి ఆధ్వర్యంలో టేకులపల్లి సెంటర్ లొ నిరసన ధర్నాలు మరియు మందమర్రిలో రాస్తారోకో లు చేయడం మూలానా టెండర్లో పాల్గొనె ప్రైవేటు కంపెనీలు దురమయ్యాని అది ఎఐటియుసి పోరాటం వల్లనే జరిగింది అని వారు. అన్నారు ఈ రెండు గనుల ప్రారంభంతో వేలాది మంది కార్మికులకు ప్రత్యేకంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్థానికంగా ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. సింగరేణి సంస్థ బలోపేతానికి, రాష్ట్ర ఆదాయానికి ఈ గనులు మరింత దోహదపడతాయని కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, సురక్షితమైన పని వాతావరణం కల్పించి, యూనియన్ హక్కులను గౌరవించాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తుందని. ఈ గనుల ప్రారంభానికి కృషి చేసిన ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి, కార్మిక సోదరులకు ఎఐటియుసి తరపున అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు కేఓసి గనిలొ ఎఐటియుసి నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, జిఎ. శ్రీనివాస్,షెక్ సర్వర్,జూనియర్



అసిస్టెంట్ రంజిత్ హరిలాల్, విష్ణు వర్ధన్, వెంకటనర్సయ్య, బండి సీతారాములు, ఉమామహేశ్వరరావు, సాంబశివరావు,సామ్యుల్, అహ్మద్, ధల్ సింగ్, శ్రీనివాస్ హతిరం వినయ్ బాబు జంపయ్య వినీత్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు వేణుగోపాల్ మనవరాలి నామకరణ మహోత్సవానికి హాజరైన ప్రముఖులు.



ఇల్లందు, నవంబర్ 22. మీ వార్త ప్రతినిధి

నవతెలంగాణ దినపత్రిక సీనియర్ పాత్రికేయులు సంగెమ్ వేణుగోపాల్ గంగా భవాని దంపతుల ముద్దుల మనవరాలి నామకరణ మహోత్సవం ఇల్లందు పాత బస్టాండ్ లోని అయిత ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, దంపతులు, ప్రముఖ విద్యావేత్త సాహితీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎంసీ నాగిరెడ్డి దంపతులు, శ్రీ చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ పత్తి శ్రీనివాస్ దంపతులు



హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీస్సులను అందజేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు శ్రీనివాసచారి, బండి రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు,శ్రావణ్ కుమార్,గుడివాడ శ్రీను, మాదాసు నర్సి,శోభన్ బాబు, దాస్యం సురేంద్రబాబు, వెలుగు సురేష్,వుదయం సలీం, ముదిగొండ నవ తెలంగాణ సీనియర్ పాత్రికేయులు ఆవుల రామారావు, జూలూరుపాడు నవ తెలంగాణ సీనియర్ పాత్రికేయులు కృష్ణ ప్రసాద్, ఖమ్మంజిల్లా నవతెలంగాణ జిల్లా యాడ్స్ ఇంచార్జ్ గుమ్మడి నరసయ్య, నవ తెలంగాణ కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ దాసరి వెంకటేశ్వర్లు, నవ తెలంగాణ జిల్లా ఇన్చార్జి నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నలమస లక్ష్మమ్మ విగ్రహావిష్కరణలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



ఇల్లందు, నవంబర్ 22. మీ వార్త ప్రతినిధి

ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు, హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ గారి తల్లి నలమస లక్ష్మమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా హాజరై విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా లక్ష్మమ్మ సేవలను, కుటుంబ సభ్యుల కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

DHPS 20 వ వార్షికోత్సవాలు 2026 నవంబర్ 29,30 తేదీ హైదరాబాద్ లో జరుగు తున్నాయి.

ఇల్లందు,నవంబర్ 22. మీ వార్త ప్రతినిధి

మొదటి రోజు 29 న వేదిక : బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉదయం: 11 గంట నుండి 2 గంట వరకు జరుగును. భోజన సౌకర్యము కలదు.
రెండవ సెషన్ సా,, 4 :00 గం,,లకు నుండి CPI రాష్ట్ర కార్యాలయం, హిమాయత్ నగర్ లో జరుగును.
2 వ రోజు 30 న వేదిక: సీపీఐ రాష్ట్ర కార్యాలయం హిమాయత్ నగర్ ఉ,, 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగును. భోజన సౌకర్యాలు ఉన్నాయి.
ఈ రెండు రోజుల్లో కార్యక్రమం విజయవంతం కావాలంటే మీ అందరి సహకారం లేకుండా విజయవంతం కాదు.
1) మీ జిల్లా సమితి నుండి జన సమీకరణ చేసి ఈ వార్షికోత్సవాలు విజయవంతం కొరకు ప్రతి ఒక్క రాష్ట్ర సమితి సభ్యులు ప్రయత్నం చేయాలి.
2) ఈ వార్షికోత్సవాల విజయవంతం కోసం ప్రతి రాష్ట్ర సమితి సభ్యుడు తన వంతుగా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలి.
3) ఈ రెండు రోజుల కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు ముఖ్య అతిథి లు, వక్తలు సమాచారంతోపాటు పూర్తి కార్యక్రమం ఏజెండా మీకు త్వరలోనే తెలియజేయడం జరుగుతుంది.
గమనిక: 30 కి DHPS రాష్ట్ర సమితి సమావేశం జరుగు.
మారుపాక అనిల్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ నీలాద్రిశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

- 23న ప్రత్యేక అభిషేకాలు.. 24న కార్తీక పౌర్ణమి వేడుకలు, తెప్పోత్సవం, గంగా హారతి

సత్తుపల్లి నవంబర్ 22 మీ వార్త ఆర్ సి



పెనుబల్లి, నవంబర్ 22: పెనుబల్లి మండలం నీలాద్రి గ్రామంలోని శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 23వ తేదీ సోమవారం రెండవ సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.

అదేవిధంగా నవంబర్ 24వ తేదీ మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 గంటలకు ఆలయ కోనేటిలో స్వామివారి తెప్పోత్సవం, గంగా హారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే కార్తీక జ్వాలా తోరణం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి విజ్ఞప్తి చేశారు.శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి.
కావాలంటే దీనికి మరింత ఆకర్షణీయమైన వార్తా శీర్షికతో పత్రికలో ప్రచురించే విధంగా కూడా రూపొందించగలను.

ఘనంగా వీరనారి ఝుల్కారీ బాయి జయంతి వేడుకలు

- మాల సంఘాల జేఏసీ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో వేడుకలులి

అశ్వాపురం నవంబర్ 22 మీ వార్త ప్రతినిధి :



అశ్వాపురం మండల కేంద్రం లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చెట్టి సురేష్ మాట్లాడుతూ వీరనారి ఝూల్కారి బాయి త్యాగం చిరస్మరణీయమని ఆమె చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు దళిత మహిళా ధైర్యసాహసాలకు ప్రతీక ఝుల్కారీ బాయి భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో వీరనారి ఝుల్కారీ బాయికి సముచిత స్థానం కల్పించాలని పలువురు సామాజిక నాయకులు కోరారు. 1857 తొలి స్వాతంత్ర్య సంగ్రామంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయికి అండగా నిలిచి, బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొన్న ధైర్యవంతురాలు ఝుల్కారీ బాయి అని కొనియాడారు...1857 స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో బ్రిటిష్ సైన్యం ఝాన్సీ కోటపై దాడి చేసినప్పుడు, రాణి లక్ష్మీబాయి వేషధారణలో శత్రువులను తప్పుదారి పట్టించి రాణి తప్పించుకునేందుకు సహకరించినట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఆమె ధైర్యం, తెగువ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు ఈ కార్యక్రమంలో జూపెల్లి ధ్రువ, చెట్టి మనోజ్, కాల్వ విజయ్, రాజు, ఉండేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ గిరిజన దర్బార్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

- ఐటిడిఏ పిఓ బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ.

భద్రాచలం నవంబర్ 22 మన మీ వార్త:



తేదీ 23 నవంబర్ 26 సోమవారం భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయము మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదివారం నాడు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని వారు తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరాలలో తప్పకుండా హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరికి మత్స్యకారుల నిరసన సెగ

నాగర్ కర్నూల్ కొల్లాపూర్‌లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరికి మత్స్యకారుల నిరసన సెగ తగిలింది. మత్స్యకార దినోత్సవ బహిరంగ సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. మత్స్యకారులను రెండు వర్గాలుగా విడదీసి వేడుకలు నిర్వహిస్తారా అంటూ మంత్రిని మత్స్యకారులు నిలదీసారు. కల్వకోల్లో తన అనుచర మత్స్యకారులతో మంత్రి జూపల్లి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్ సభకు మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి హాజరు కాగానే నిరసన ఎదుర్కున్నారు. మంత్రి జూపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మత్స్యకారులు సభ నుంచి వెళ్లిపోయారు. వెళ్లిపోతున్న మత్స్యకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేసారు. పోలీసుల ప్రయత్నాలను పట్టించుకోకుండా అసహనం వ్యక్తం చేస్తూ మత్స్యకారులు వెళ్లిపోయారు. మత్స్యకారుల మధ్య విభేదాలకు మంత్రి జూపల్లే కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితో గుర్తించాలన్నారు. మా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా నామినీ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులో ఒక్క వ్యక్తి మాత్రమే ఉన్న కుటుంబానికి ఈ పథకం కింద బీమా నమోదు చేసుకునే అవకాశం లేదని తెలిపారు. నెల రోజుల వ్యవధిలో బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్దేశిత గడువులోగా అర్హులైన లబ్ధిదారులందరి నమోదు పూర్తయ్యేలా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, ఈ డి యం సందీప్ లు పాల్గొన్నారు.

వెట్‌ల్యాండ్ లను పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ : శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వెట్‌ల్యాండ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జిల్లాలోని తడి భూముల (వెట్‌ల్యాండ్స్) పరిరక్షణ, అభివృద్ధి, నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. .వెట్‌ల్యాండ్స్ యొక్క పర్యావరణ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వాటిని కాలుష్యం బారిన పడకుండా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. తడి భూముల ఆక్రమణలను అరికట్టడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వెట్‌ల్యాండ్స్ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సమావేశానికి హాజరుకాని ఇరిగేషన్ శాఖ అధికారికి మెమో ఇవ్వాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు రిపోర్ట్ పంపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీ అధికారి జోజి, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖ సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రిలో పసికందు కిడ్నాప్ కలకలం...

ఛేదించిన పోలీసులు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఏడు రోజుల పసికందు కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. అయితే పోలీసులు గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును ఛేదించారు. పసికందును కిడ్నాప్ చేసిన ముఠా రూ.లక్షకు విక్రయించింది. బీహార్ మహిళ ఏడు రోజుల క్రితం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మూడో కాన్పులోనూ ఆడబిడ్డ పుట్టడంతో మహిళను ముఠా ట్రాప్ చేసింది. ముగ్గురు ఆడపిల్లలు ఉంటే డబ్బులు వస్తాయని తల్లిని నమ్మించింది. పసికందును అపహరించి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. కిడ్నాప్ వ్యవహారంలో ఆరుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. సికింద్రాబాద్ డీసీపీ ఆధ్వర్యంలో పోలీసు బృందం కేసును ఛేదించింది

'చిన్ననాటి నుండే శ్రమ, క్రమశిక్షణ అలవర్చుకోవాలి'

విద్యార్థులకు టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ సూచన

రుద్రంపూర్ : విద్యార్థులు చిన్ననాటి నుండే శ్రమ, క్రమశిక్షణ అలవర్చుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంతో పాటు దేశ సేవకు సిద్ధం కావాలని కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్.

- అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- కలిబోయిన మాధవరావు సమితి సింగారం సర్పంచ్

మణుగూరు నవంబర్ 22 మీ వార్త ప్రతినిధి :





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలోని ప్రజలకు పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు, అర్హతలు, ప్రయోజనాలను వివరించారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన వారు అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర వివరాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఏ ఒక్క అర్హుడూ ఈ పథకం గురించి తెలియక నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు గ్రామస్థాయిలో కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు మెంబెర్స్, ప్రజాపతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఐడీఓసీలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పోస్టర్లు, బ్యానర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల: స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ అనే నినాదంతో జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి పోస్టర్లు, బ్యానర్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఆవిష్కరించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ శౌచాలయం గౌరవప్రదమైన భవిష్యత్ అనే నినాదంతో అక్టోబర్ 19 నుంచి మొదలై డిసెంబర్ 10వ తేదీ మనవ హక్కుల దినోత్సవం వరకు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మరుగుదొడ్డి లేనివారు నిర్మించుకోవాలని, నిర్మించుకున్న మరుగుదొడ్లను ఉపయోగంలో ఉండేలా చూడాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, వీవో భవనాలు, పాఠశాలలు, పబ్లిక్ ప్రదేశాల్లో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు చేయాలని, వాటికి తప్పనిసరిగా నీటి సదుపాయం ఉండేలా వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. ఈ మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే నిర్మించిన ఇందిరమ్మ గృహాల మరుగుదొడ్లు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, వీవో బిల్డింగ్ వద్ద నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, అంగన్వాడీ భవనాల వద్ద నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ఇండ్లలో నిర్మించిన నూతన మరుగుదొడ్లను అలంకరించి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాలలో ఇంకా మరుగుదొడ్లు నిర్మించుకొని వారిని గుర్తించాలని సూచించారు. పాఠశాలల విద్యార్థులు, మహిళలకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించాలని, చెత్త బండికి ఇచ్చేలా తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎస్ బీఎం బాధ్యులు సురేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద వేళ కుటుంబానికి రూ.5 లక్షల భరోసా



కరీంనగర్ : జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కరీంనగర్ జిల్లాలో ప్రారంభమైన నమోదు శిబిరాలు నెల రోజుల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో క్యాంపులు. కుటుంబానికి ఒకరికి మాత్రమే బీమా నామినీలకు రూ.5 లక్షల పరిహారం. 18 నుంచి 59 ఏళ్లలోపు వారికి అర్హత ఇతర బీమా పథకాల లబ్ధిదారులకూ అవకాశం. కరీంనగర్ జిల్లాలో ఆహార భద్రత కార్డు హౌస్ హోల్డ్స్ 3,49,125 కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు దూరమైతే ఆ ఇంటి పరిస్థితి ఏమిటి? పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, భవిష్యత్తు బాధ్యతలకు ఆర్థిక భరోసా ఎలా? ఇలాంటి ఆపద సమయంలో పేద కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుంచి నమోదు శిబిరాలు ప్రారంభమయ్యాయని, నెల రోజుల వ్యవధిలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో అర్హులైన కుటుంబాల వివరాలను నమోదు చేస్తామని వెల్లడించారు.

కుటుంబానికి ఒకరికి రూ.5 లక్షల బీమా.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సాధారణంగా కుటుంబాన్ని పోషించే సంపాదనపరుడికి ప్రాధాన్యం ఉంటుందని, ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించేవారు ఉన్నట్లయితే వారిలో ఎవరికి బీమా వర్తింపజేయాలనేది కుటుంబమే నిర్ణయించుకోవాలని సూచించారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆయన లేదా ఆమె ఎంపిక చేసుకున్న నామినీలకు రూ.5 లక్షల పరిహారం అందుతుందని వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని, వారికి ఎంతెంత వాటా కేటాయించాలనేది బీమా పొందే వ్యక్తి నిర్ణయించుకోవచ్చని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ సమీపంలోని నమోదు శిబిరాలకు అవసరమైన పత్రాలతో హాజరై వివరాలను నమోదు చేసుకోవాలని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌కు గూగుల్ బంపర్ ఆఫర్

రూ.46 కోట్ల ఏఐ నిధుల బూస్ట్



భారత్‌లో ఏఐ పరిశోధన, ఆవిష్కరణలను కొత్త పుంతలు తొక్కించేందుకు అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ నిర్ణయం తీసుకుంది. ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్‌కు 5 మిలియన్ డాలర్ల (సుమారు రూ.46 కోట్ల) ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. దేశీయ సామాజిక సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనడంతో పాటు భవిష్యత్ సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దడం ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశం.

కీలక విభాగాల్లో నిధుల వినియోగం

ఆంగ్ల భాషా ఆధిపత్యాన్ని అధిగమించి భారతీయ భాషల్లో ఏఐ సాంకేతికతను విస్తరించడంపై పరిశోధకులు దృష్టి సారిస్తారు. దీనితో పాటు వ్యవసాయం, మెటీరియల్స్ సైన్స్, విద్యా సాంకేతికత (ఎడ్‌టెక్) రంగాల్లో క్షేత్రస్థాయి సవాళ్లను పరిష్కరించే ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తారు. ఏఐ నైపుణ్యాలను కేవలం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకే పరిమితం చేయకుండా అన్ని విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు చేరువ చేయనున్నారు. ఇందుకోసం ఆధునిక పాఠ్యప్రణాళికల రూపకల్పనకు గూగుల్ తోడ్పాటు అందిస్తుంది.

క్యాంపస్‌లో నూతన ఏఐ ఫ్రేమ్‌వర్క్‌లు, పరిశోధనా సాధనాలను అభివృద్ధి చేసి వినూత్న నమూనాల రూపకల్పనకు అవసరమైన సాంకేతిక వాతావరణాన్ని బలోపేతం చేస్తారు.

సుందర్ పిచాయ్ ఏమన్నారంటే..

తన విద్యా ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన ఐఐటీ ఖరగ్‌పూర్ తదుపరి తరం విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడటం ఎంతో సంతోషంగా ఉందని గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఈ సంస్థ చేస్తున్న పరిశోధనల ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ చేరాలి .